# హెర్నియా శస్త్రచికిత్సలో విప్లవాత్మక మార్పులు

## ★ వర్క్‌షాప్‌లో డాక్టర్ సుధాకర్

విజయవాడ, ఏప్రిల్ 22: ప్రపంచ వ్యాప్తంగా సర్వసాధారణంగా నిర్వహించబడుతున్న హెర్నియా శస్త్ర చికిత్సలో ఇప్పుడు కొన్ని విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, ఈ సరికొత్త ఆధునాతన చికిత్సా విధానాల్లో తమ ప్రతిభాపాటవాలను తమ పేషంట్లకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నిష్ణాతులైన శస్త్ర చికిత్సా నిపుణులను తీసుకువస్తున్నామని మణిపాల్ ఆసుపత్రి విజయవాడ హెడ్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి అన్నారు. ఆధునాతన వైద్యాన్ని మరియు నూతన చికిత్సా విధానాన్ని పేషంట్లకు అందిస్తామన్న తమ ప్రమాణాలకు అనుగుణంగా మణిపాల్ ఆసుపత్రి ఆదివారం ప్రత్యేక హెర్నియా వర్క్‌షాప్‌ను నిర్వహించింది. హెర్నియా చికిత్సా విధానంలోని నూతన సాంకేతికతను స్థానిక సర్జన్లు అర్థం చేసుకునే వీలుగా, పరస్పర అవగాహన కోసం ఈ ప్రత్యక్ష వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగింది. భారతదేశంలో ప్రసిద్ధులైన హెర్నియా సర్జన్లు డా ప్రదీప్‌శర్మ, డా జిగ్నేష్ గాంధీ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని హెర్నియా శస్త్ర చికిత్సను సులభతరం, గాటు లేకుండా మరిన్ని ఆధునాతన చికిత్సా విధానాల గురించి తెలియజేశారు. మణిపాల్ ఆసుపత్రి విజయవాడ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డా సురేంద్ర జాస్తి మాట్లాడుతూ హెర్నియా అనేది



జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాపు ప్రారంభిస్తున్న దృశ్యం

తక్షణం ప్రాణాంతకమైనది కానప్పటికీ అది దానంతట అదే తగ్గిపోదు అని తెలిపారు. చికిత్స చేయకుండా వదిలేస్తే ఎంతో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. హెర్నియా చికిత్సలో రోజురోజుకూ సరికొత్త విధానాలు వెలుగులోకి వస్తూ శస్త్ర చికిత్సలోని క్లిష్టతను తగ్గించగలుగుతున్నారని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో శస్త్ర చికిత్సానంతరం వచ్చే సమస్యలను ఏ విధంగా ఎదుర్కోవాలి అనే వాటి మీద కూడా చర్చ జరిగింది.

# మణిపాల్‌లో హెర్నియా వర్క్‌షాప్



వర్క్‌షాప్ ప్రారంభిస్తున్న సుధాకర్

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 22: పట్టణంలోని మణిపాల్ ఆస్పత్రిలో ఆదివారం హెర్నియా ప్రత్యక్ష వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణిపాల్ యూనిట్ హెడ్ డాక్టర్ కంటిపూడి సుధాకర్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన వైద్యాన్ని, నూతన చికిత్సా విధానాన్ని రోగులకు అందించడానికి ఈ వర్క్‌షాప్ దోహదపడుతుందన్నారు. హెర్నియా శస్త్రచికిత్సలో సులభతర అంశాలను అందరూ తెలుసుకునే విధంగా నిష్ణాతులైన వైద్యులను, వివిధ ఆస్పత్రుల ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకొచ్చామన్నారు. శస్త్రచికిత్సానంతరం వచ్చే సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ప్రఖ్యాత హెర్నియా సర్జన్లు డాక్టర్ ప్రదీప్‌శర్మ, డాక్టర్ జిగ్నేష్‌గాంధీ, మణిపాల్ వైద్యులు డాక్టర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మణిపాల్ హాస్పటల్‌లో ప్రత్యక్ష హెర్నియా వర్క్‌షాపు

తాడేపల్లి, ఏప్రిల్ 22 (ప్రభ న్యూస్) : అధునతన వైద్యాన్ని మరియు నూతన చికిత్సా విధానాన్ని పేషెంట్లకు అందిస్తామన్న తమ ప్రమాణాలకు అనుగుణంగా మణిపాల్ హాస్పిటల్స్ ఆదివారం ప్రత్యక్ష హెర్నియా వర్క్‌షాప్ నిర్వహించింది. హెర్నియా చికిత్స విధానంలోని నూతన సాంకేతికను స్థానిక సర్జన్లు అర్థం చేసుకునే వీలుగా, పరస్పర అవగాహన కొరకు ఈ ప్రత్యక్ష వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగింది. భారతదేశంలో ప్రసిద్ధులైన హెర్నియా సర్జన్లు డాక్టర్ ప్రదీప్‌శర్మ మరియు డాక్టర్‌. జిగ్నేష్ గాంధీ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని హెర్నియా శస్త్రచికిత్సను సులభతరం మరియు గాటు లేకుండా మరిన్ని అధునాతన చికిత్సా విధానాల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్స్ విజయవాడ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ సురేంద్ర జాస్తి మాట్లాడుతూ హెర్నియా అనేది తక్షణం ప్రాణాంతకం కానప్పటికీ, దానంతట అదే తగ్గిపోదు అని తెలిపారు. చికిత్స చేయకుండా వదిలేస్తే ఎంతో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. హెర్నియాను చికిత్స చేయకుండా వదిలేస్తే దాని దగ్గరలో ఉన్న కణజాలంపై ఒత్తిడిని అధికం చేస్తుందని తెలిపారు. ఈ వర్క్‌షాప్ ద్వారా ఉదరంపైకి ఉన్న హెర్నియా నిర్వహణలో ముఖ్యపాత్ర పోషిస్తున్న యాంటీరియర్ వాల్ రీ కన్‌స్ట్రక్షన్ (ఏడబ్ల్యూఆర్) ను మరియు హెర్నియా నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన లాప్రోస్కోపి వంటి సాంకేతికతలను స్థానిక శస్త్రచికిత్సా నిపుణులు తెలుసుకోవడానికి ఈ వర్క్‌షాపు ద్వారా తాము సహాయపడినట్టు తెలిపారు. హెర్నియా చికిత్సలో రోజు రోజుకు సరికొత్త విధానాలు వెలుగులోకి వస్తూ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

శస్త్రచికిత్సలోని క్లిష్టతను తగ్గించగలుగుతున్నాయని పేర్కొన్నారు.

దీనివలన పేషంట్లకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ వర్క్‌షాప్ నందు మెష్ ఎన్నిక - సమ్మేళనాలు ఏర్పాటు చేయడం మరియు శస్త్రచికిత్సానంతరం వచ్చే సమస్యలను ఏవిధంగా ఎదుర్కోవాలి అనే వాటిమీద కూడా దృష్టి సారించడమైందని తెలిపారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి వర్క్‌షాపును ప్రారంభించారు.

# హెర్నియా శస్త్ర చికిత్సలో అధునాతన మార్పులు



జ్యోతి వెలిగించి కార్యశాలను ప్రారంభిస్తున్న మణిపాల్ యూనిట్ అధిపతి డాక్టర్ సుధాకర్ కంటిపూడి

తాడేపల్లి,న్యూస్‌టుడే: హెర్నియా చికిత్సా విధానంలో నూతన సాంకేతిక పద్ధతులపై తాడేపల్లి మణిపాల్ వైద్యశాలలో కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మణిపాల్ యూనిట్ అధిపతి డాక్టర్ సుధాకర్ కంటిపూడి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అధునాతన వైద్యాన్ని రోగులకు అందించాలనే సంకల్పంతో తమ ప్రమాణాలకు అనుగుణంగా హెర్నియాపై కార్యశాలను నిర్వహించారు. దేశంలోని ప్రముఖ సర్జన్లు ప్రదీప్‌శర్మ, జగ్నేష్ గాంధీలు హెర్నియా శస్త్ర చికిత్సలు అధునాతనంగా చేసే విధానాన్ని వివరించారు. మణిపాల్ యూనిట్ అధిపతి డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ హెర్నియా శస్త్రచికిత్సల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డాక్టర్ సురేంద్ర జాస్తి మాట్లాడుతూ హెర్నియా ప్రాణాంతకమైనది కానప్పటికీ దానంతటదే తగ్గే గుణంలేదన్నారు. అలా వదిలేస్తే ప్రాణాంతకంగా మారే అవకాశం లేకపోలేదన్నారు.

# హెర్నియాకు అధునాతన వైద్య చికిత్స



జ్యోతిప్రజ్వలన చేస్తున్న హెర్నియా సర్జన్లు

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ**

అధునాతన వైద్యాన్ని, నూతన చికిత్సా విధానాన్ని పేషెంట్లకు అందించేందుకుగానూ మణిపాల్ హాస్పటల్స్‌లో హెర్నియాకు అత్యాధునికి చికిత్సా విధానాలను అవలంబిస్తున్నామని హెర్నియా సర్జన్లు డాక్టర్ ప్రదీప్ శర్మ, డాక్టర్ జిగ్నేష్ గాంధీ తెలిపారు.

## మణిపాల్‌లో హెర్నియా సర్జన్లకు వర్క్‌షాపు

మణిపాల్ హాస్పటల్స్‌లో వైద్యులకు హెర్నియా చికిత్సా విధానంపై లైవ్ వర్క్‌షాపును నిర్వహించారు. ఈ వర్క్‌షాపును ప్రారంభించిన డాక్టర్ ప్రదీప్ శర్మ మాట్లాడుతూ హెర్నియా శస్త్ర చికిత్సను సులభతరంగా, గాటు లేకుండా అధునాతన చికిత్సా విధానాలు గురించి వైద్యులకు తెలియచేశారు. ఇటువంటి చికిత్సా విధానం మణిపాల్‌లో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. హాస్పటల్ యూనిట్ హెడ్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సర్వసాధారణంగా నిర్వహించబడుతున్న హెర్నియా శస్త్ర చికిత్సలో ఇప్పుడు కొన్ని విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. ఈ సరికొత్త అధునాతన చికిత్సా విధానాల్లో తమ ప్రతిభా పాటవాలను పేషంట్లకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నిష్ణాతులైన ఇటువంటి శస్త్ర చికిత్సా నిపుణులను తమ హాస్పటల్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. మణిపాల్ హాస్పటల్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ సురేంద్ర జాస్తి మాట్లాడుతూ హెర్నియా అనేది తక్షణం ప్రాణాంతకమైనది కానప్పటికీ అది దానంతట అదే తగ్గిపోదన్నారు. చికిత్స చేయకుండా వదిలేస్తే ఎంతో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. అంతేకాకండా పెరిగి పలు సమస్యలకు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి వర్క్‌షాప్ ద్వారా వైద్యులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. హెర్నియా చికిత్సలో రోజు రోజుకు సరికొత్త విధానాలు వెలుగులోకి వస్తూ శస్త్ర చికిత్సలోని క్లిష్టతను తగ్గించగలుగుతున్నాయని తెలిపారు. దీని వల్ల పేషంట్లకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ వర్క్‌షాపులో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# మణిపాల్ హాస్పటల్స్‌లో హెర్నియా వర్క్‌షాప్

**మంగళగిరి, ఏప్రిల్22, ప్రభాతవార్త :** అధునాతన వైద్యాన్ని హెర్నియా చికిత్సా విధానంలో నూతన సాంకేతికతను స్థానిక సర్జన్లు అర్థంచేసుకునే వీలుగా ప్రత్యక్ష వర్క్‌షాప్‌ను మణిపాల్ హాస్పటల్‌లో నిర్వహించారు. భారతదేశంలో ప్రసిద్ధులైన హెర్నియా సర్జన్లు డాక్టర్ ప్రదీప్ శర్మ, డాక్టర్ జిగ్నేష్‌గాంధీలు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని హెర్నియా శస్త్రచికిత్సను సులభతరం, గాటు లేకుండా మరిన్ని అధునాతన చికిత్సా



హెర్నియా వర్క్‌షాప్‌కు జ్యోతిప్రజ్వలన చేస్తున్న వైద్యులు

విధానల గురించి వివరించారు. హాస్పటల్ యూనిట్ హెడ్ డాక్టర్ సుధాకర్ కంటెపూడి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సర్వసాధారణంగా నిర్వహించబడుతున్న హెర్నియా శస్త్రచికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ సురేంద్రజాస్తి మాట్లాడుతూ హెర్నియా ప్రాణాంతకమైంది కాదని, చికిత్స లేకుండా వదిలేస్తే ఎంతో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా ఉదరంపైకి ఉన్న హెర్నియా నిర్వహణలో ముఖ్యపాత్ర పోషిస్తున్న యాంటీరియర్ వాల్ రీ కన్‌స్ట్రక్షన్‌లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చినటువంటి సాంకేతికతలను స్థానిక శస్త్ర చికిత్సానిపుణులు తెలుసుకోవడానికి ఈ వర్క్‌షాప్ ద్వారా మేము సహాయపడగలిగామన్నారు. వర్క్‌షాప్‌లో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# మణిపాల్‌లో హెర్నియా వర్క్‌షాప్



విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట) : మణిపాల్ హాస్పిటల్ విజయవాడలో ఆది వారం స్థానిక సర్జన్లకు ప్రత్యేక హెర్నియా వర్క్‌షాప్ నిర్వహించారు. భారతదేశంలో ప్రసిద్ధులైన హెర్నియా సర్జన్లు డాక్టర్ ప్రదీప్ శర్మ, డాక్టర్ జిగ్నేష్‌గాంధీలు వర్క్‌షాప్‌లో పాల్గొనిఆధునిక చికిత్సా విధానాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ విజయవాడ హెడ్ డాక్టర్ కంటి పూడి సుధాకర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సర్వసాధారణంగా నిర్వహించ బడుతున్న హెర్నియా చికిత్సలో కొన్ని విప్లవాత్మక మార్పులు వస్తున్నా యన్నారు. మణిపాల్ హాస్పిటల్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సురేంద్ర జాస్తి మాట్లా డుతూ హెర్నియా ప్రాణాంతకమైనది కాన ప్పటికీ దానంతటదే తగ్గి పోదన్నారు. ఈ వర్క్‌షాప్‌ద్వారాఉదరంపైకి ఉన్న హెర్నియా చికిత్సలో ముఖ్య పాత్ర పోషిస్తున్న (యాంటీరియర్ వాల్‌రీ కన్స్ట్రక్షన్)ను, లాప్రోస్కోపి వంటి సాంకేతికలను స్థానిక శస్త్ర చికిత్సా నిపుణులు తెలుసుకోవడానికి సహాయ పడగలిగామన్నారు. వర్క్ షాప్‌లో మెష్ ఏర్పాటుచేయడం, శస్త్రచికిత్సకు వచ్చే సమస్యలను ఏవిధంగా ఎదుర్కోవాలో వాటి మీద దృష్టి సారించామని తెలిపారు.

# Meet on hernia for local surgeons organised



*Dr Sudhakar Kantipudi inaugurating workshop on hernia organised at Manipal Hospital*

OUR BUREAU

**Vijayawada:** In order to create awareness for local surgeons to understand new and advanced techniques in hernia repair and management, the Manipal Hospital organised a workshop here on Sunday.

Manipal Hospitals head Dr Sudhakar Kantipudi said they involved distinguished surgeons to demonstrate their skills by making newer, advanced treatment more accessible to the patients.

Surgical gastroenterologist Surendra Jasti informed that though hernias may not be immediately life threatening, they require surgery to prevent potentially dangerous complications. He said if left untreated, it may grow and become more complicated. He said an untreated hernia can also put too much pressure on nearby tissues. He said that through the workshop, surgeons would get access to techniques such as 'Thorough Laparoscopy' that revolutionised hernia (inguinal) management and AWR (Anterior Wall Reconstruction) that was playing a pivotal role in the management of ventral hernia.

He said new concepts of treating hernia were evolving that were making surgery less complicated, and thereby giving much needed relief to patients. He said this workshop focused on selection of Mesh compositions and placement and management of post-operative hernia surgery complications, he added.

The doctors lit the lamp before commencing the workshop.

Hernia surgeons Pradeep Sharma, Jignesh Gandhi and others were present.